# జనం పవర్ జర్నలిస్ట్


NEWS

MSME No. UDYAM-KM-02-0005137


నిజం వైపు, జనం కోసం

సంపుటి: 01 సంచిక : 09 సీఈవో: తుడుం పద్మావతి ఎడిటర్ : తుడుం జితేందర్ పేజీలు : 06 బుధవారం 26-08-2026









మిగతా 2 లో

## నిఘా పెట్టలేదు

### తెలంగాణ డీజీపీ

- ధర్మపురి అర్వింద్ పై పోలీసు నిఘా పెట్టలేదు: తెలంగాణ డీజీపీ
- రేవంత్ సోదరుడి ఆదేశాలతో తనపై పోలీసు నిఘా పెట్టారన్న ధర్మపురి అర్వింద్
- సీఎం కుటుంబ సభ్యుల ఆదేశాలతో పోలీసు శాఖ పనిచేస్తోందా? అని ప్రశ్న
- అర్వింద్ పై నిఘా కోసం ఏ అధికారిని కూడా నియమించలేదన్న డీజీపీ

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి ఆదేశాల మేరకు తనపై



అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

## భూసేకరణ వేగవంతం చేయాలి

- మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి
- మూసీ ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి పెట్టాలని కమిషనర్లకు సూచన

మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

మూసీ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవెలియన్‌లో మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌తో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్



## ఢిల్లీ కంటే తీవ్రమా?

### బెంగళూరులో విజృంభిస్తున్న హెచ్1ఎన్1..

- ఢిల్లీ, బెంగళూరు నగరాలో పెరుగుతున్న హెచ్1ఎన్1 కేసులు
- బెంగళూరు వాతావరణం వల్లే వ్యాధి వ్యాప్తి ఎక్కువ కాలం
- ఇది కొత్త రకం వైరస్ కాదని స్పష్టం చేసిన ఐసీఎంఆర్
- యాంటీబయాటిక్స్ సొంతంగా వాడొద్దని వైద్యుల హెచ్చరిక
- వ్యాక్సినేషన్‌తో వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చని సూచన

మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్,డెస్క్**

దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగళూరులలో హెచ్1ఎన్1 (స్వైన్ ఫ్లూ) కేసులు పెరుగుతున్నప్పటికీ, బెంగళూరులో పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉందని చెప్పలేమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండు నగరాల మధ్య నిఘా వ్యవస్థ, పరీక్షల నిర్వహణ తీరు, వాతావరణ పరిస్థితుల్లోని వ్యత్యాసాల కారణంగానే కేసుల సంఖ్యలో ఈ తేడాలు

## అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు..

### రేవంత్ అమెరికా టూర్‌పై కిషన్‌రెడ్డి ఫైర్

- రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితమన్న కిషన్‌రెడ్డి
- అమెరికా టూర్‌కు అనుమతి రాలేదని వెల్లడి
- అర్హత లేని వ్యక్తులతో భేటీ అవ్వాలనుకున్నారని వ్యాఖ్య
- మమ్దానీపై కిషన్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు
- సీఎం హోదాకు తగిన వారినే కలవాలని సూచన



మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనపై చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు.



మిగతా 2 లో


## డ్రా తేదీలు ఖరారు

- హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల డ్రా తేదీలు ఖరారు
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష
- ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి టెండర్లు పూర్తి
- ఈనెల 27, 28, 29, 30 తేదీల్లో డ్రా ద్వారా ఇళ్ల కేటాయింపు

## 30 ఏళ్ల సంకల్పం సాకారం..

### ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం..

- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ
- వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా



మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్స్,డెస్క్**

ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి



మిగతా 2 లో

## సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

- ఏపీలో సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు
- సమ్మె విరమిస్తున్నట్టు కోర్టుకు తెలిపిన జూనియర్ డాక్టర్లు
- తమ డిమాండ్లు నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విన్నపం
- రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

### స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే

## వైసీపీదే విజయం

- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
- క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయమని వ్యాఖ్య
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య

మిగతా 2 లో



**జనం పవర్ జర్నలిస్ట్,డెస్క్**

స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు

## సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు..

- సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..
- ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!
- ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల



మిగతా 2 లో

# అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు..

మొదటి పేజీ రువాయి

కేంద్ర ప్రభుత్వంపై సీఎం చేసిన ఆరోపణలు అర్ధరహితమని మండిపడ్డారు. ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్రం అనుమతి రాకముందే రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనను హడావుడిగా ఖరారు చేసుకున్నారని ఆరోపించారు.రేవంత్‌రెడ్డి గతంలో అమెరికా, లండన్ సహా ఇతర దేశాలకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈసారి మాత్రం స్పష్టమైన పరిపాలనా కారణాలతో విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వలేదని చెప్పారు. విదేశీ పర్యటనల్లో ముఖ్యమంత్రి ఎవరిని కలుస్తారు? ఆ సమావేశాలతో దేశానికి ఏమైనా ప్రయోజనం ఉందా? అనే అంశాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుందని వివరించారు.అమెరికా పర్యటనలో రేవంత్‌రెడ్డి అర్హత లేని వ్యక్తులను కలవాలని నిర్ణయించుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించే, భారత్‌పై విమర్శలు చేసే వ్యక్తితో సమావేశం ఎందుకని ప్రశ్నించారు. ప్రధాని మోదీని ఉగ్రవాదితో పోల్చిన వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ కాదా? అని నిలదీశారు. న్యూయార్క్‌లో హిందువుల పండుగలపై ఆంక్షలు విధించిన వ్యక్తితో సీఎం భేటీ కావడం ఏంటని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి తన హోదాకు తగిన వ్యక్తులతోనే చర్చలు జరపాలని కిషన్‌రెడ్డి సూచించారు. సీఎం స్వయంగా విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. పెట్టుబడుల కోసం అధికారుల బృందాన్ని పంపినా ప్రయోజనం ఉంటుందని చెప్పారు. 2005లో గుజరాత్ సీఎంగా ఉన్న నరేంద్ర మోదీ అమెరికా పర్యటనను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్న విషయాన్ని కూడా కిషన్‌రెడ్డి గుర్తు చేశారు.

# 30 ఏళ్ల సంకల్పం సాకారం..

మొదటి పేజీ రువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు.ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు.ఈ ప్రాజెక్టుతో తరతరాలుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. "దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది" అని ఆయన అభివర్ణించారు.ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తామని చెప్పారు. "ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'సీబీఎన్ అనే నేను' సంకల్పం" అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ 'నేను...' అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు

# సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు..

మొదటి పేజీ రువాయి

పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు.నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశించారు. భూసేకరణలో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అనుమతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే

# వైసీపీదే విజయం

మొదటి పేజీ రువాయి

సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు.పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నిఘా పెట్టలేదు

మొదటి పేజీ రువాయి

పోలీసు నిఘా ఉంచారని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన సంచలన ఆరోపణలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తోసిపుచ్చారు. రేవంత్ సోదరుడి సూచనల మేరకు తన కదలికలపై నిఘా ఉంచేందుకు ఒక ఏసీపీ స్థాయి పోలీసు అధికారిని నియమించారంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఎక్స్ వేదికగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ఉద్దేశించి సంచలన పోస్ట్ చేశారు. తెలంగాణ పోలీసు యంత్రాంగం భారత రాజ్యాంగానికి, చట్టబద్ధమైన అధికార పరిధికి కట్టుబడి పనిచేస్తోందా లేక సీఎం కుటుంబ సభ్యుల ఆదేశాలతో నడుస్తోందా అని ఆయన తన ట్వీట్‌లో ప్రశ్నించారు. ఎంపీ పోస్టుపై వెంటనే స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, సంబంధిత అధికారులతో సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ధ్రువీకరించుకున్నామని తెలిపారు. ఎంపీని అనుసరించడానికి గానీ, ఆయనపై నిఘా ఉంచడానికి గానీ ఏ అధికారిని నియమించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసు శాఖ ఇటువంటి నిఘా పద్ధతులను ఎన్నడూ అనుసరించదని, కేవలం రాజ్యాంగబద్ధమైన విధులకు మాత్రమే కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. అయినప్పటికీ, ఈ వ్యవహారానికి సంబంధించి ఎంపీ వద్ద ఏవైనా నిర్దిష్టమైన ఆధారాలు లేదా సమాచారం ఉంటే నేరుగా తనకు వ్యక్తిగతంగా అందజేయవచ్చని, వాటి ఆధారంగా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపిస్తానని డీజీపీ హామీ ఇచ్చారు. డీజీపీ ఇచ్చిన ఈ వివరణతో ఎంపీ వర్సెస్ పోలీసు నిఘా వివాదంలో చెలరేగిన రాజకీయ దుమారానికి తెరదించే ప్రయత్నం చేశారు.

# ఢిల్లీ కంటే తీవ్రమా?

మొదటి పేజీ రువాయి

కనిపిస్తున్నాయని వారు వివరిస్తున్నారు.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఆగస్టు 20 నాటికి ఢిల్లీలో 1,777 కేసులు నమోదయ్యాయి. మరోవైపు, బెంగళూరులోని ఒక పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు, సిబ్బంది ఫ్లూ లక్షణాలతో బాధపడగా, వారిలో ఇద్దరికి స్వైన్ ఫ్లూ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అయితే, ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్నది కొత్త రకం వైరస్ కాదని, అందుబాటులో ఉన్న వ్యాక్సిన్‌ల ద్వారా నివారించదగ్గ పాత స్ట్రెయిన్ మాత్రమేనని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది.బెంగళూరు వాతావరణం కారణంగా ఇక్కడ శ్వాసకోశ సంబంధిత వైరల్ ఇన్ఫెక్షన్లు ఎక్కువ కాలం ప్రభావాన్ని చూపుతాయని ఆస్టర్ వైట్‌ఫీల్డ్ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ ఐశ్వర్య తెలిపారు. సాధారణంగా జూన్ నెలలో ప్రారంభమయ్యే ఈ కేసులు, జనవరి-ఫిబ్రవరి వరకు కొనసాగుతాయని, దీనివల్ల వ్యాధి వ్యాప్తి సుదీర్ఘకాలం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం పొడి దగ్గు, గొంతు నొప్పి, జ్వరం, కండరాల నొప్పులు, తీవ్రమైన నీరసం వంటివి ప్రధాన లక్షణాలుగా కనిపిస్తున్నాయి. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులతో పాటు ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాల సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని, సొంతంగా యాంటీబయాటిక్స్ వాడకూడదని హెచ్చరిస్తున్నారు. వ్యాక్సినేషన్ తీసుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను, ఆసుపత్రిలో చేరాల్సిన ముప్పును తగ్గించుకోవచ్చని వారు స్పష్టం చేస్తున్నారు.

## సమ్మె విరమించిన

# జూనియర్ డాక్టర్లు

మొదటి పేజీ రువాయి

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న జూనియర్ వైద్యుల (జూడా) సమ్మెకు తెరపడింది. తమ సమ్మెను విరమిస్తున్నట్లు జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు హైకోర్టుకు స్వయంగా నివేదించారు.జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా, విధుల్లోకి చేరుతున్నామని చెబుతూనే సమ్మెను విరమిస్తున్నట్లు జూడాలు న్యాయస్థానానికి స్పష్టం చేశారు. అదే సమయంలో, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.జూనియర్ వైద్యులు లేవనెత్తిన డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన హైకోర్టు, వారి సమస్యల పరిష్కారంపై రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఇచ్చిన ఈ స్పష్టమైన ఆదేశాలతో జూనియర్ వైద్యులు తమ నిరసనను ఉపసంహరించుకోవడంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి.

# డ్రా తేదీలు ఖరారు

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎల్‌ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు 40,900 మంది అర్హులను గుర్తించినట్లు రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ నెల 27 నుంచి నాలుగు రోజుల పాటు లాటరీ ద్వారా ఇళ్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఇళ్లు రాని వారికి రూ.10 వేలు తిరిగి ఇస్తామని మంత్రి తెలిపారు. టవర్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ఎల్బీనగర్, గోషామహల్, నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల కోసం సెప్టెంబరు 3 వరకు దరఖాస్తు చేసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఇందిరమ్మ టవర్ల నిర్మాణం,దరఖాస్తులు, లాటరీ ప్రక్రియపై సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. క్యూర్‌లోని 16 నియోజకవర్గాల్లో రూ.807 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్ల కోసం 60,720 మంది దరఖాస్తు చేశారు. దరఖాస్తుల్లో 40,900 మంది అర్హులు 19,820 అనర్హులుగా తేలినట్లు మంత్రి తెలిపారు.

**డ్రా రాకుంటే రూ.10 వేల తిరిగి ఇస్తాం**

అర్హులకు ఈ నెల 27 నుంచి 30 వరకు వివిధ ప్రాంతాల్లోని ఫంక్షన్‌హాళ్లలో దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా డ్రా ద్వారా ఇండ్లు కేటాయించనున్నారు. ఈ నెల 27న రాయదుర్గం, కేపీహెచ్‌బీ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, రెడ్‌హిల్స్ 28వ తేదీన కౌకూర్, పాటిగడ్డ, జల్‌పల్లి, కుల్సుంపురాలో లాటరీ ప్రక్రియ ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ నెల 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ, బోయిన్‌పల్లి, బండ్లగూడ ఎల్‌ఐజీ కాలనీ, నందిముసలిగూడలో 30వ తేదీన గాజుల రామారం, అంబర్‌పేట సిటీపోలీస్‌లైన్, గడ్డిఅన్నారం ఆర్‌అండ్‌బీ క్వార్టర్స్, పోచారం ఎల్‌ఐజీ కాలనీలో డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇళ్లు రాని వారికి రూ.10 వేల తిరిగి ఇవ్వనున్నట్లు చెప్పారు.

**ఆత్మగౌరవంతో జీవించే అవకాశం**

ఎల్‌బీనగర్, గోషామహల్, ముషీరాబాద్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో ఎల్‌ఐజీ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల గడువు సెప్టెంబరు 3తో ముగియనుంది. ఒక్కో నియోజకవర్గంలో 480 చొప్పున ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేదలకు అపార్టుమెంట్‌లో ఒక ఫ్లాటు ఇవ్వడం కాదని, ఒక కుటుంబానికి నగరంలో విలువైన ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ఇందిరమ్మ టవర్ల లక్ష్యమని మంత్రి తెలిపారు.

**ఏడాదిలోగా లబ్ధిదారులకు ఇళ్లు**

లబ్ధిదారులకు కేటాయించే ఇంటి వరకు సుమారు 60 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఉంటుందని మంత్రి అన్నారు. స్థలం ఉచితంగా ఇవ్వడంతో పాటు రిజిస్ట్రేషన్, రూ.5 లక్షల సబ్సిడీ ప్రభుత్వమే ఇస్తోందనిన్నారు. లబ్ధిదారుడు రూ.6 లక్షలు నాలుగు విడుతల్లో చెల్లించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్లకు కేపీహెచ్‌బీ కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లాంఛనంగా ప్రారంభించారు. ఏడాదిలోగా లబ్ధిదారులకు ఇళు అప్పగించనున్నట్లు మంత్రి తెలిపారు.

# భూసేకరణ వేగవంతం చేయాలి

మొదటి పేజీ రువాయి

భూముల సేకరణపై స్పష్టమైన విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భూసేకరణలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు. మూసీ ప్రాజెక్టు రెండో దశకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

**తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి సారించాలి**

మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కోసం తక్కువ వడ్డీకి రుణాల సమీకరణపై దృష్టి పెట్టాలని జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్కుకు మరింత ప్రచారం కల్పించాలన్నారు. టీడీఆర్‌పై ప్రతీ వారం సమీక్ష జరగాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్వీ కర్ణన్, వినయ్?కృష్ణా రెడ్డి, సృజన, నారాయణ రెడ్డి, మను చౌదరి, నరసింహ రెడ్డి, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

**సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు..**

తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు.నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశించారు. భూసేకరణలో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అనుమతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు



# గడువులోగా పెన్షన్ దరఖాస్తు చేసుకోవాలి

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 25):**

రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల అర్హుల కోసం అందిస్తున్న నూతన ఆసరా తరహా పెన్షన్లకు దరఖాస్తులను ఈ నెల 31వ తేదీలోగా సమర్పించాలని నార్నూర్ ఎంపీడీఓ పుల్లారావు సూచించారు. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, రక్త సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన వారు తమకు సంబంధించిన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకుని సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో లేదా నార్నూర్ ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున అర్హులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ పుల్లారావు పేర్కొన్నారు. సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది కూడా అర్హులకు దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.



### ప్రతిభ ఉపకార వేతన పరీక్షకు

# దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య**

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 25,**

జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం క్రింద 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలలలో 2026-27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 1వ తేదీ లోగా ఆన్‌లైన్ లో http/bse.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెప్టెంబర్ 3వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ అప్లికేషన్ల హార్డ్ కాపీలను అందజేయాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనరల్ / బి.సి. విద్యార్థులు 100 రూపాయలు, ఎస్.సి., ఎస్.టి., దివ్యాంగ విద్యార్థులు 50 రూపాయలు ఆన్లైన్ లో రుసుము చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్‌లో కొండా సురేఖ వివాదం..

## క్రమశిక్షణా కమిటీ కీలక వ్యాఖ్యలు!

కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ వివాదం కీలక మలుపు తిరిగింది. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణా కమిటీ తన నివేదికను టీపీసీసీ అధ్యక్షుడికి అందించింది. అలాగే మరో సందర్భంలో సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా కమిటీ తన అభిప్రాయాన్ని నివేదికలో పొందుపర్చినట్లు కమిటీ ఛైర్మన్, ఎంపీ మల్లు రవి వెల్లడించారు.మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వ్యక్తుల కంటే పార్టీ, క్రమశిక్షణే ముఖ్యమని స్పష్టం చేశారు. పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలను ఉపేక్షించబోమని చెప్పారు. నేతలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అంశాన్ని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మల్లు రవి చెప్పారు. అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని పార్టీ క్రమశిక్షణా కమిటీ ప్రతిపాదించినట్లు సమాచారం. గతంలో హెచ్చరికలు చేసినా ఆమె వైఖరిలో మార్పు రాలేదని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్‌గా పనిచేసిన చిన్నారెడ్డిపై కూడా చర్యలకు సిఫార్సు చేసినట్లు రవి చెప్పారు. ఆయనను ప్లానింగ్ కమిషన్ నుంచి తొలగించాలని కమిటీ ప్రతిపాదించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.ఇద్దరు నేతలపై చర్యలు తీసుకోకపోతే పార్టీకే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడినట్లు సమాచారం. పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే నేతల విషయంలో కఠినంగా ఉండాలని కమిటీ సూచించినట్లు తెలుస్తోంది.మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పరకాల అసెంబ్లీ టికెట్ అంశంలో సీఎం రేవంత్‌రెడ్డిని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.


# ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 25,**

పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మైన్స్‌లోని 11వ ఇంక్లైన్ మైన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణ్.ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, అధికారులు మరియు సిబ్బందికి రక్షాబంధన్ సంప్రదాయ పద్దతిలో రక్ష కట్టి,మిఠాయిలు తినిపించారు మరియు శుభాకాంక్షలు తెలియచేశారు . సోదర-సోదరీమణుల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్రమైన రక్షాబంధన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, సుఖసంతోషాలను ఉండాలని ఆకాంక్షిచ్చారు. ఈ




కార్యక్రమం లో (బి ఎం ఎస్) నాయకులు పిట్ సెక్రటరీ వేల్పుల లక్ష్మణ్,ముల్గురి వీరయ్య,పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భారతి,మాజీ జిలా ఉపదెక్ష్యుల



మాతంగి రేణుక, 60 డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ అరిగేలశ్రవణ్,54 డివిజన్ రాజు,బీజేపీ నాయకులు సురేష్,శంకర్ ,కుమారస్వామి,హనుమంత్,మంజుల,రజిత,శ్రవణ్ తదితరులు.పాల్గొన్నారు.

# కవాల్ అడవులను కాపాడుకుందాం..

# మన భవిష్యత్తును రక్షించుకుందాం

## అడవుల రక్షణ లేకపోతే నీరు, గాలి, వాతావరణం అన్నీ ప్రశ్నార్థకమే


**జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 25**

మంచిర్యాల జిల్లా: కవాల్ టైగర్ జోన్‌ను రద్దు చేయాలనే డిమాండ్లపై ప్రజల్లో విస్తృత చర్చ జరుగుతున్న నేపథ్యంలో అడవుల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉంది. కవాల్ అడవులు కేవలం పులులు, వన్యప్రాణులకు మాత్రమే ఆవాసం










కాదు.. ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీటి వనరులు, వర్షాలు, భూగర్భ జలాలు అందించే ప్రకృతి వరం. ఈ అడవులు దెబ్బతింటే దాని ప్రభావం అడవులకే పరిమితం కాకుండా గ్రామాలు, పట్టణాలు, రైతులు, భవిష్యత్ తరాలపై పడే ప్రమాదం ఉంది.

### అడవులు పోతే నీటి కోసం ఇబ్బందులు తప్పవు

నేడు నగరాల్లో పెరుగుతున్న జనాభా, కాంక్రీట్ నిర్మాణాలు, చెట్ల కొరత కారణంగా నీటి సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో తాగునీరు, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోంది. భవిష్యత్తులో మన ప్రాంతాల్లోనూ ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే అడవులను కాపాడుకోవాలి.అడవులు వర్షపు నీటిని నేలలోకి చొచ్చుకుపోయేలా చేసి భూగర్భ జలాలను పెంపొందిస్తాయి. అడవులు తగ్గితే వర్షపు నీరు వేగంగా ప్రవహించి వాగులు, చెరువులు నిండకుండానే బయటకు వెళ్లిపోవచ్చు. ఫలితంగా బోర్లు ఎండిపోవడం, సాగునీటి కొరత, తాగునీటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది.

### స్వచ్ఛమైన గాలి కోసం కూడా అడవులే ఆధారం

నగరాల్లో వాయు కాలుష్యం పెరుగుతున్న కొద్దీ ప్రజలు స్వచ్ఛమైన గాలి కోసం పచ్చని ప్రాంతాలు, అడవులు, ప్రకృతి పర్యాటక ప్రాంతాల వైపు వెళ్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రకృతి, అటవీ ప్రాంతాలను సందర్శించేందుకు పర్యాటకులు వస్తున్నారు. దీనికి కారణం నగరాల్లో అరుదవుతున్న సహజ పర్యావరణాన్ని అడవుల్లో అనుభవించాలనే కోరిక.అయితే మన దగ్గర ఉన్న కవాల్ వంటి సహజ అడవులను కాపాడుకోకుండా ధ్వంసం చేసుకుంటే.. రేపు స్వచ్ఛమైన గాలి, చల్లని వాతావరణం కోసం మనమే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి రావచ్చు.

### వాతావరణ సమతుల్యతకు అడవులే రక్షణ కవచం

చెట్లు ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో, కార్బన్‌ను గ్రహించడంలో, గాలిలో తేమను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అడవులు తగ్గిన ప్రాంతాల్లో వేడి తీవ్రత, వర్షపాతం మార్పులు, నీటి కొరత వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో కరువు, నీటి కొరత, తీవ్రమైన వేడి వంటి సమస్యలు ప్రజల జీవనంపై ప్రభావం చూపుతున్నాయి. మరోవైపు పచ్చని అడవులు, కొండ ప్రాంతాలు ఉన్న ప్రాంతాల్లో ప్రకృతి పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని అనేక దేశాల్లోనూ అడవులు, సహజ పర్యావరణాన్ని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

### అడవులు ధ్వంసమైతే వన్యప్రాణులకు మాత్రమే కాదు.. మనకూ ప్రమాదమే

కవాల్ అడవులు పులులు, చిరుతలు, అడవి జంతువులు, అనేక రకాల పక్షులు, వృక్షజాతులకు ఆవాసం. అడవి విస్తీర్ణం తగ్గితే వన్యప్రాణుల సహజ ఆవాసాలు దెబ్బతింటాయి. ఆహారం, నీటి కోసం అవి గ్రామాల వైపు వచ్చే పరిస్థితులు పెరిగి మానవ-వన్యప్రాణి సంఘర్షణలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.అందుకే అడవులను కాపాడటం అంటే కేవలం జంతువులను కాపాడటం కాదు.. మన గ్రామాలను, మన పొలాలను, మన నీటిని, మన గాలిని, మన భవిష్యత్తును కాపాడటమే.

### అక్రమ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదు

అటవీ రక్షణ వ్యవస్థ బలహీనపడితే అక్రమ చెట్ల నరికివేత, కలప తరలింపు, వనరుల దోపిడీ, అక్రమ తవ్వకాలు వంటి కార్యకలాపాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉంది. ఒకసారి అడవి నాశనం అయితే దానిని తిరిగి పూర్వస్థితికి తీసుకురావడం దశాబ్దాలు పట్టే పని.అభివృద్ధి అవసరమే. కానీ అభివృద్ధి పేరుతో ప్రకృతిని పూర్తిగా కోల్పోతే ఆ అభివృద్ధి వల్ల భవిష్యత్తులో ప్రజలకే నష్టం కలిగే ప్రమాదం ఉంది. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలు, గిరిజనుల జీవనోపాధి, హక్కులు, అవసరాలకు కూడా సమతుల్య పరిష్కారాలు ఉండాలి.

### కవాల్ అడవులు మన ఆస్తి.. మన బాధ్యత

కవాల్ అడవులను రక్షించుకోవడం ప్రభుత్వం ఒక్కదాని బాధ్యత కాదు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ, పర్యావరణవేత్తలు, యువత, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలి. అడవుల రక్షణతో పాటు స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చట్టబద్ధమైన పరిష్కారాలు, అవగాహన కార్యక్రమాలు, జీవనోపాధి అవకాశాలు కల్పించాలి.ఈ రోజు మనం ఒక చెట్టును కాపాడితే.. రేపు ఆ చెట్టు మనకు గాలి, నీడ, నీరు, వర్షం రూపంలో జీవనాన్ని అందిస్తుంది.కాబట్టి కవాల్ టైగర్ జోన్, అటవీ ప్రాంతాల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా దీర్ఘకాలిక పర్యావరణ ప్రభావాలను పరిగణనలోకి తీసుకోవాలి. అడవులను బలహీనపరిచే చర్యలకు బదులుగా వాటిని మరింత బలోపేతం చేయాలి.

**అడవి ఉంటేనే నీరు ఉంటుంది..**
**నీరు ఉంటేనే వ్యవసాయం ఉంటుంది..**
**చెట్లు ఉంటేనే స్వచ్ఛమైన గాలి ఉంటుంది..**
**పచ్చదనం ఉంటేనే ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుంది..**
**ప్రకృతి ఉంటేనే మన భవిష్యత్తు ఉంటుంది.**
**కవాల్ అడవులను కాపాడుకుందాం..**
**మన నీటిని, మన గాలిని, మన నేలను కాపాడుకుందాం..**
**అడవి బతికితేనే మన ప్రాంతం బతుకుతుంది.. మన భవిష్యత్ తరాలు బతుకుతాయి.**

## సారంపల్లి మల్లారెడ్డి మృతి

# ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 25**

జన్నారం: సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, రైతు సంఘం అఖిల భారత నాయకుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి (90) మృతి పార్టీకి, కార్మిక, రైతు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జన్నారం మండల కార్యదర్శి కామ్రేడ్ కొండగుర్ల లింగన్న అన్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 24న తెల్లవారుజామున 3 గంటలకు మల్లారెడ్డి తుదిశ్వాస విడిచారని తెలిపారు.జన్నారం సీపీఎం పార్టీ కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో లింగన్న మాట్లాడుతూ.. సారంపల్లి మల్లారెడ్డి జీవితాంతం పేదలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకంగా పాల్గొని ప్రజా హక్కుల కోసం ఉద్యమించిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాల పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కనికరపు అశోక్ మాట్లాడుతూ.. సారంపల్లి మల్లారెడ్డి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన ఉద్యమ యోధుడని అన్నారు. పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం ఆయన



చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. మల్లారెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.అనంతరం సీపీఎం జన్నారం మండల కమిటీ, ప్రజాసంఘాల నాయకులు మల్లారెడ్డి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సంతాప కార్యక్రమంలో కామ్రేడ్లు కూకట్‌కారు బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, గుడ్ల రాజన్న, డి. రాజన్న, కే. రాజయ్య, వి. చంద్రన్న, ప్రమీల, పి. కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాలపై గ్రామీణ యువతకు అవగాహన

**జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్ట్ 25**

జన్నారం: మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని యువత పోలీస్ ఉద్యోగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేలా రామగుండం కమిషనరేట్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ నేపథ్యంలో గ్రామీణ యువతకు ఉద్యోగాలపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఇంధన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాయకపు గూడెం గ్రామంలో మంగళవారం యువతీ యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారం ఎస్సై జి. ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు పోలీస్ శాఖ అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన మార్గదర్శకత్వం, శిక్షణ, ఆర్థిక పరిస్థితుల కారణంగా పోటీ పరీక్షలకు సిద్ధం కాలేకపోతున్న యువతకు ఈ ఉచిత కోచింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, రాత పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్ష తదితర అంశాలపై అభ్యర్థులు ముందుగానే పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రతిరోజూ క్రమం



తప్పకుండా చదువుతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకుంటూ ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే ఉద్యోగ ఎంపికలో మంచి ఫలితాలు సాధించవచ్చని ఎస్సై పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో దాగి ఉన్న యువత ప్రతిభను వెలికితీసి వారికి పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అర్హులైన యువతీ యువకులు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి సంబంధిత దరఖాస్తు ఫారాన్ని తీసుకొని, అవసరమైన వివరాలను పూర్తి చేసి పోలీస్ అధికారులకు అందజేయాలని ఎస్సై జి. ఉదయ్ కిరణ్ కోరారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎక్కువ సంఖ్యలో పోలీస్ ఉద్యోగాలకు ఎంపికై తమ కుటుంబాలతో పాటు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నైపుణ్యంతో వాహనం నడపాలి

# బాధ్యతతో విధులు నిర్వహించాలి

### పోలీస్ డ్రైవర్లకు భద్రత,నైపుణ్యం, సేవా బాధ్యతపై ప్రత్యేక శిక్షణ

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 25,**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత నైపుణ్యం, అప్రమత్తత, బాధ్యతతో విధులు నిర్వహించాలనే ఉద్దేశంతో, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా "నైపుణ్యంతో వాహనం నడపాలి... బాధ్యతతో విధులు నిర్వహించాలి" అనే నినాదంతో పోలీస్ డ్రైవర్లకు భద్రత, నైపుణ్యం,సేవా బాధ్యతపై ఒకరోజు ప్రత్యేక పునశ్చరణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై పోలీస్ డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,పోలీస్ డ్రైవర్లు ఎల్లప్పుడూ శారీరక దృఢత్వం, అప్రమత్తత, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవర్‌పై అధికారులు, సిబ్బంది, ప్రజల భద్రత ఆధారపడి ఉంటుందని, అందువల్ల ఒత్తిడి, భయం,కోపం లేదా అనారోగ్య పరిస్థితుల్లో వాహనం నడపకూడదని స్పష్టం చేశారు.పోలీస్ వాహనాన్ని సొంత వాహనంలా భావించి,దాని పరిశుభ్రత,నిర్వహణ, సాంకేతిక స్థితిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వాహనం శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండటం డ్రైవర్ క్రమశిక్షణకు ప్రతిబింబమని తెలిపారు.అదేవిధంగా విధి




నిర్వహణలో మాటపై నియంత్రణ, గోప్యత,సత్ప్రవర్తన పాటించాలని, వాహనంలో జరిగే అధికారిక విషయాలను బయటకు వెల్లడించకూడదని సూచించారు.పోలీస్ వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వేగాన్ని నియంత్రించి, అప్రమత్తంగా వాహనాలు నడపాలని తెలిపారు.వాహనాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతోపాటు, అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లకు ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలీస్ విధుల్లో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని కమిషనర్ పేర్కొన్నారు.అధికారులు, సిబ్బందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంతోపాటు, అత్యవసర సమయాల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించాల్సిన బాధ్యత డ్రైవర్లపై



ఉంటుందని అన్నారు. ప్రతి ప్రయాణంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, నైపుణ్యంతో, అప్రమత్తతతో,పూర్తి బాధ్యతతో వాహనాలు నడపాలని పోలీస్ కమిషనర్ డ్రైవర్లకు సూచించారు.డ్రైవర్ల సంక్షేమం, వైద్య సదుపాయాలు, ఇతర అవసరాలను తీర్చేందుకు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మంచి డ్రైవింగ్, క్రమశిక్షణతో పోలీస్ శాఖకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.వీఐపీ కాన్వాయ్‌లో అత్యంత అప్రమత్తతతో వాహనం నడిపి ప్రమాదాన్ని నివారించిన డ్రైవర్ శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా సీపీ అభినందించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీలు ప్రతాప్,రమేష్,ఆర్ఐ ఎంటీఓ మల్లేశం, రమేష్,ఆర్ఎస్ఐ సరిత,సీసీ సందీప్, ఇతర పోలీస్ అధికారులు,డ్రైవర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పొన్నారం గ్రామంలో ఘనంగా వన మహోత్సవం

### జిల్లా పరిషత్ హైస్కూల్ లో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 25,**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పొన్నారం గ్రామ పంచాయతీలో వన మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ పెంచాల మధు, ఎంపిడిఒ రాజేశ్వర్ లు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని, మొక్కలు పెరిగి పెద్దవై ప్రాణవాయువు (ఆక్సిజన్), వర్షాలు, చల్లదనం, నీటిని అందిస్తాయని అన్నారు. కాబట్టి మొక్కలను కాపాడుకుని భవిష్యత్తును కాపాడుకుందామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంకటి హరీష్, టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు.







# కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా


**నేరడిగొండ, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 25):**

నేరడిగొండ మండలంలోని జలపాతానికి సమీపంలో రూ.3.5 కోట్ల వ్యయంతో చేపట్టిన కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఈ పర్యటనలో పనుల ప్రగతిని సమీక్షించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. రిసార్ట్స్ ప్రాంగణంలో పర్యాటకులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, అదనపు సౌకర్యాలపై తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బోటింగ్ పాయింట్ వద్ద పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రిసార్ట్ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు. ఈ పర్యటనలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్ ఆంజనేయులు, జిల్లా టూరిజం అధికారి రవి కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తానాజీ, డిఆర్డీఓ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే

# ఉజ్వల భవిష్యత్తు

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా








**ఆదిలాబాద్ డెస్క్, జనం పవర్ జర్నలిస్ట్ (ఆగస్టు 25):**

పుస్తకాలను ఇష్టంగా చదివినవారే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. మంగళవారం నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పుస్తక పఠనం వల్ల సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని, ప్రతి ఒక్కరిలో మంచి ఆలోచనలు పెంపొంది గ్రామాలు ఆదర్శంగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సెంట్రల్ లైబ్రరీ తరహాలోనే రాబోయే రోజుల్లో వివిధ ప్రాంతాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను సైతం అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. చదువు ప్రతి ఒక్కరికీ కీలకమని, యువత తమ కలలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించిన వాగ్ధారిలోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి ఇంటా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో 4 వేర్వేరు విభాగాలుగా చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రాక్టర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డీఎల్‌పీఓ ఫణిందర్, సర్పంచ్ విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వన మహోత్సవం

**కవ్వాల్ హాస్టల్ తండా ఆశ్రమ పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం**

**జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్ట్ 25**

జన్నారం: మండలంలోని కవ్వాల్ హాస్టల్ తండా ఆశ్రమ పాఠశాలలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటవీశాఖ అధికారులు కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల ప్రాధాన్యత, మొక్కల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతకు అడవులు, చెట్లు ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నాటిన మొక్కలను విద్యార్థులు క్రమం తప్పకుండా సంరక్షించాలని కోరారు. మొక్కల పెంపకంతో భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. వన మహోత్సవంలో డీఆర్ఓ విజయ్ కుమార్, ఎఫ్ఎస్ఓ మధుకర్, ఎఫ్‌బీఓ మక్బూల్, ఎఫ్‌బీఓ డి.స్వామి, బేస్ క్యాంప్ సిబ్బంది, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# భవిష్యత్ తరాలకోసం

**మొక్కలు నాటడం మన అందరి బాధ్యత - కలెక్టర్ కుమార్ దీపక్**

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 24,**

మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం (మొక్కలు నాటడం) కార్యక్రమంలో బాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధారి వనంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మొక్కలు నాటడం కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, ఆక్సిజన్ కోసం మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేటి మొక్కలే రేపటి వృక్షాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుటకు, భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, డీసీపీ ఎగ్గడి భాస్కర్, డి ఎఫ్ వో, మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ, ఎస్సై జాడి శ్రీధర్, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్లు ముడి బియ్యం సరఫరా వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 25,**

మంచిర్యాల జిల్లాలో ధాన్యం సేకరణకు సంబంధించిన సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం సరఫరా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పౌరసరఫరాల సంస్థ ఆదేశాల మేరకు రైస్ మిల్లర్లు ముడి బియ్యాన్ని వెంటనే సరఫరా చేయాలని, సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన సిఎంఆర్‌ను ఈ నెల 31వ తేదీ లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని, మిగిలిన సిఎంఆర్‌ను ప్రాధాన్యతతో పూర్తి చేసి, ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేయాలని తెలిపారు. ఖరీఫ్, రబీ 2025-26 సీజన్లకు సంబంధించిన సిఎంఆర్‌ను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, ధాన్యం సేకరణ, మిల్లింగ్, బియ్యం సరఫరా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎ.సి.ఎస్.ఓ., రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# నారు మోసి..నాట్లు వేసి..వ్యవసాయంపై అవగాహన







**జనం పవర్ జర్నలిస్ట్ ఆగష్టు 25**

పొనకల్: పుస్తకాల్లో చదివిన వ్యవసాయ పాఠాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రాథమిక పాఠశాల పొనకల్ విద్యార్థులు ఆసక్తిగా నేర్చుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి పొనకల్ శివారులోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు వరి సాగు విధానాన్ని దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా విత్తనాల ఎంపిక, నారుమడి తయారీ, నారు పెంపకం, నాట్లు వేయడం, నీటి వినియోగం, నేల ప్రాముఖ్యత, పంటల సంరక్షణ తదితర అంశాలను రైతుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు స్వయంగా నారు మోసి, పొలంలో నాట్లు వేసి వ్యవసాయ పనులను అనుభవపూర్వకంగా నేర్చుకున్నారు. దీంతో విద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. పుస్తకాల్లో నేర్చుకున్న అంశాలను ప్రత్యక్షంగా చూడటంతో విద్యార్థుల్లో ఆసక్తి, ప్రశ్నించే తత్వం, పరిశీలనా నైపుణ్యాలు పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. రైతులు ఎండ, వానలను లెక్కచేయకుండా పడుతున్న శ్రమను విద్యార్థులు స్వయంగా తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కే. రాజేశం మాట్లాడుతూ అనుభవంతో నేర్చుకున్న విషయాలు విద్యార్థుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. క్షేత్ర సందర్శనల ద్వారా విద్యార్థులకు వ్యవసాయం, రైతుల కష్టం, ప్రకృతి వనరుల ప్రాధాన్యతపై అవగాహన పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, వనిత, సుజాతతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**మొక్కలతోనే స్వచ్ఛమైన వాతావరణం**

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ డెస్క్, నేరడిగొండ, జనం పవర్ జర్నలిస్ట్ (ఆగస్టు 25):**





పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామ సమీపంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన మొక్కలను నాటి నీరు పోసి పచ్చదనం ప్రాముఖ్యతను చాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం 'వికసిత్ భారత్ -2047 లక్ష్యం సాధన ధ్యేయంగా "మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం -- పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం" అని పిలుపునిస్తూ, ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి అధికారి విశ్వనాథ్ బుస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం, క్రమశిక్షణతో సాధించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 25,**





ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం, క్రమశిక్షణతో సాధించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణ ఎస్.ఐ., పి.సి. ఉచిత శిక్షణ కేంద్రాన్ని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, ఎ.ఆర్.ఎస్.ఐ. సంపత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీసు శాఖలో ఎస్.ఐ., పి.సి. పోస్టుల కొరకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉత్తమ శిక్షకుల ద్వారా శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థులు ఏకాగ్రతతో నేర్చుకొని సిలబస్ పూర్తి చేయాలని, అవసరమైన మెటీరియల్ అందించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు పూర్తి నైపుణ్యత కలిగి ఉండాలని, ఈ క్రమంలో జరిగే ప్రిలిమ్స్ పరీక్షలలో 10 వేల మంది ఎంపిక అయితే 2 వేల లోపు ఉండాలని, మెయిన్స్ లో 2 వేలకు 1 వేయి లోపు ఉండాలని, ఆ దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టులో పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్రమం తప్పకుండా తరగతులకు హాజరై నైపుణ్యత పెంపొందించుకోవాలని తెలిపారు. ఉచిత శిక్షణ, ఉచిత పోటీ పరీక్షలకు తప్పనిసరిగా హాజరై వ్యక్తిగతంగా సామర్థ్యాన్ని తెలుసుకోవాలని, సబ్జెక్టులోని ప్రతి అంశంపై పట్టు సాధించాలని, ప్రతి విషయాన్ని నోట్ చేసుకోవాలని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ పరీక్షలకు ప్రతి రోజును కౌంట్ డౌన్ చేసుకోవాలని, సెలవుతో సంబంధం లేకుండా శిక్షణకు హాజరై నైపుణ్యత, సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. దినసరి అలవాట్లను మార్చుకోవాలని, శిక్షణపై ఏకాగ్రత పెంచుకోవాలని, ప్రతిరోజు నేర్చుకోవాలని తెలిపారు. లక్ష్యాన్ని సాధించేందుకు సంకల్పంతో ముందడుగు వేయాలని, ప్రతి పనిలో నైపుణ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఉన్నత స్థానాలను సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి:బీజేపీ నాయకురాలు లావణ్య డిమాండ్**

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 25,**

పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని తెలంగాణ రాష్ట్రంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీలకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల చదువులు, పరీక్షలు, సర్టిఫికెట్లు మరియు తదుపరి విద్యావకాశాలపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడకూడదు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదు.

**అందుకే తెలంగాణ ప్రభుత్వం**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

కాలేజీలకు బకాయిలను పారదర్శకంగా చెల్లించాలి.

విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందేలా చర్యలు తీసుకోవాలి.

రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి.

విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతం. బీజేపీ విద్యార్థుల పక్షాన నిలబడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకువస్తుంది. 'ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం వద్దు - విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కావాలి' అనేది మా డిమాండ్."బీజేపీ నిర్వహిస్తున్న 48 గంటల బీజేపీ లాడై కి పెద్దపల్లి జిల్లా తరఫున పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు ఆర్గెల్ శ్రవణ్, కుమారస్వామి, రజిత హనుమతు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ బియ్యం సరఫరాను వేగవంతం చేయాలి

## రైస్ మిల్లర్లకు జిల్లా అదనపు కలెక్టర్ వి. రాములు ఆదేశాలు

**జనం పవర్ జర్నలిస్ట్, మంచిర్యాల, ఆగస్టు 25:**

జిల్లాలో ధాన్యం సేకరణకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం సరఫరాను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు రైస్ మిల్లర్లను ఆదేశించారు. సీఎంఆర్ బియ్యం సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ బియ్యం సరఫరా పురోగతిపై మిల్లర్ల నుంచి వివరాలు సేకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పౌరసరఫరాల సంస్థ ఆదేశాల మేరకు మిల్లర్లు ముడి బియ్యాన్ని వెంటనే ప్రభుత్వానికి సరఫరా చేయాలని తెలిపారు. ముఖ్యంగా రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ ప్రక్రియను ఆగస్టు 31వ తేదీలోగా





తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా ఖరీఫ్, రబీ 2025-26 సీజన్లకు సంబంధించిన సీఎంఆర్‌ను కూడా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ, మిల్లింగ్, బియ్యం సరఫరా వంటి అన్ని దశలను సమన్వయంతో నిర్వహిస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వానికి బియ్యం సరఫరాలో మిల్లర్ల నుంచి ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్ణీత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏసీఎస్ఓ, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాన్నను సాదిక్ ఖానే చంపేశాడు

## ఏఈ నూకరాజు మనవడి సంచలన ఆరోపణలు



పిఠాపురం ఏఈ నూకరాజు కుటుంబం గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడడం ఏపీలో సంచలనం సృష్టించడం తెలిసిందే. ఈ ఘటనలో ఏఈ నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య మరణించగా మనవడు రియాన్ష్ కార్తికేయ రెడ్డి ఒక్కడే బతికి బయటపడ్డాడు. ఈ కేసులో నిందితుడు రైఫిల్ షూటింగ్ కోచ్ సాదిక్ ఖాన్ ను పోలీసులు అరెస్ట్ చేయడం, అతడికి రిమాండ్ విధించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఐదో తరగతి చదువుతున్న రియాన్ష్ కార్తికేయ రెడ్డి.. షూటర్ సాదిక్‌పై సంచలన ఆరోపణలు చేశాడు. తన తండ్రి మృతికి సాదిక్ ఖానే కారణమని, ప్రోటీన్ షేక్‌లో కెమికల్స్ కలిపి చంపేశాడని ఆ బాలుడు కన్నీటిపర్యంతమయ్యాడు. తన తల్లిని కూడా సాదిక్ శారీరకంగా హింసించేవాడని, తన కుటుంబాన్ని నాశనం చేసిన అతడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. ప్రస్తుతం ఈ బాలుడి వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇవాళ జనసేన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బాలుడు రియాన్ష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగానే బాలుడు మీడియాతో మాట్లాడాడు.

విలపిస్తూ బాలుడు చెప్పిన వివరాలు..

"నా పేరు రియాన్ష్ కార్తికేయ రెడ్డి. నేను ఇప్పుడు ఐదో తరగతి చదువుతున్నాను. నాకు రైఫిల్ షూటింగ్ అంటే చాలా ఇష్టం. నేను మూడో తరగతిలో ఉన్నప్పుడు సాదిక్‌తో పరిచయం ఏర్పడింది. తను అప్పుడు నేను చదివే లక్ష్య స్కూల్‌లో పనిచేసేవాడు. అక్కడి నుంచి ఉద్యోగం మానేశాక, తన అకాడమీకి రమ్మని ఫోన్ నెంబర్ ఇచ్చాడు. అలా మా అమ్మతో పరిచయం పెంచుకుని, మా ఇంటికి రావడం మొదలుపెట్టాడు. అప్పటి నుంచి మా అమ్మను కొట్టడం, టార్చర్ చేయడం ప్రారంభించాడు," అని రియాన్ష్ ఆవేదన వ్యక్తం చేశాడు.

టెర్రరిస్టులకు ఇచ్చేస్తానని బెదిరింపులు..

సాదిక్ పెట్టే హింసను ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు రియాన్ష్ తెలిపాడు. "అమ్మను రోజూ కొట్టేవాడు. అమ్మ చాలా ఏడ్చేది. నాకు చాలా బాధగా ఉండేది. ఈ విషయం ఎవరికైనా చెబితే నిన్ను టెర్రరిస్టులకు ఇచ్చేస్తానని, ఎవరికీ చెప్పొద్దని నన్ను బెదిరించాడు. దీంతో నేను చాలా భయపడ్డాను. ఇప్పుడు కూడా నాకు ఆ భయం పోలేదు. నాకు, మా అమ్మకు నరకం చూపించాడు," అని బాలుడు వివరించాడు.

ప్రోటీన్ షేక్‌లో కెమికల్స్ కలిపి హత్య..

తన తండ్రిని కూడా సాదిక్కే పథకం ప్రకారం హతమార్చాడని రియాన్ష్ ఆరోపించాడు. "మా నాన్న ఫిజియోథెరపీ సెంటర్‌కు వెళ్లేవారు. అక్కడ ఆయన తాగే ప్రోటీన్ షేక్‌లో సాదిక్ ఏదో కెమికల్ కలిపి చంపేశాడు. అలా నా తండ్రిని నాకు దూరం చేశాడు. నా కుటుంబాన్ని మొత్తం ఒంటరిని చేసేశాడు. వాడు నా జీవితాన్ని నాశనం చేశాడు. అతడికి చాలా పెద్ద పనిష్మెంట్ ఇవ్వాలి. అతడిని అస్సలు వదలొద్దు," అని ఆ బాలుడు ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

కఠినంగా శిక్షించాలన్న డిమాండ్..

సాదిక్ కారణంగా తన కుటుంబం ఛిన్నాభిన్నమైందని, తనకు అమ్మానాన్నలను దూరం చేసిన అతడికి సమాజంలో బతికే అర్హత లేదని రియాన్ష్ ఉద్వేగంగా అన్నాడు. అతని వల్ల తాను, తన తల్లి మానసికంగా, శారీరకంగా ఎంతో నరకాన్ని అనుభవించామని, పోలీసులు, ప్రభుత్వం స్పందించి సాదిక్‌కు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆ చిన్నారి కోరాడు. ఒక పిల్లాడు ఇంత ధైర్యంగా ముందుకు వచ్చి చేసిన ఈ ఆరోపణల నేపథ్యంలో ఈ కేసులో తదుపరి విచారణ ఎలా సాగుతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### వృద్ధులు, వికలాంగులు, అనాథ శిశువులకు

# ప్రత్యేక ఆశ్రమాలు ఏర్పాటు చేయాలి

## ఆసిఫాబాద్ ప్రాంతంలో ప్రత్యేక ఆశ్రమాలను నిర్మించి ప్రభుత్వమే నిర్వహించాలి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి







**ఆసిఫాబాద్, జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 25:**

వృద్ధులు, వికలాంగులు, అనాథ శిశువుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. ఆయా వర్గాల వారికి మెరుగైన సంరక్షణ, భద్రత, వసతులు అందించేందుకు ప్రత్యేక ఆశ్రమాలను ఏర్పాటు చేసి, వాటిని ప్రభుత్వమే నిర్వహించాలని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో సభ్యురాలిగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మంగళవారం నిర్వహించిన ప్రాథమిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలు, ముఖ్యంగా ఆసిఫాబాద్ ప్రాంతంలో వృద్ధులు, వికలాంగులు, అనాథ శిశువులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందుతున్న సంక్షేమ సేవలపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వయోవృద్ధులు, దివ్యాంగులు, తల్లిదండ్రుల సంరక్షణకు దూరమైన అనాథ శిశువులకు సురక్షితమైన వాతావరణంతో పాటు నాణ్యమైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసిఫాబాద్ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆశ్రమాలను నిర్మించాలని కోరారు. ఆశ్రమాల్లో వసతి, భోజనం, వైద్యం, విద్య, రక్షణ వంటి మౌలిక సదుపాయాలు కల్పించి, నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే సంబంధిత సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను మరింత విస్తృతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఉన్న అర్హులను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సమాజంలో అండదండలు లేని వృద్ధులు, వికలాంగులు, అనాథ శిశువులకు ప్రభుత్వం భరోసాగా నిలవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా సంక్షేమ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ చిట్టెం పరిణికా రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతం చేశారు..

## బంగారం మురికి కాలువలో పడేశారు!

పండగ పూట ఎంతో భక్తితో అమ్మవారికి అలంకరించిన బంగారు నగలను పొరపాటున పూలతో పాటు డ్రైనేజీ కాలువలో పడేసింది ఓ కుటుంబం. తీరా విషయం తెలుసుకుని లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించగా, వారు రంగంలోకి దిగి గంటలపాటు శ్రమించి ఆ నగలను వెలికితీసి అప్పగించారు. విశాఖపట్నంలోని గాజువాకలో జరిగిన ఈ ఆసక్తికర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. గాజువాక శ్రీనగర్‌కు చెందిన ఉడుముల రమేశ్, దివ్య దంపతులు ఈ నెల 21న అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సుమారు 8 తులాల బంగారు ఆభరణాలతో అలంకారం చేశారు. ఆనవాయతీ ప్రకారం మూడు రోజుల పాటు నగలను అమ్మవారి వద్దనే ఉంచారు. ఆదివారం (23వ తేదీ) పూజా సామాగ్రిని తొలగించే క్రమంలో రమేశ్.. అమ్మవారికి అలంకరించిన 3 తులాల హారం, కాసులను మాత్రమే తీసి భద్రపరిచారు. అయితే, పూలు, ఇతర పూజా సామగ్రిలో కలిసిపోయిన సుమారు 5 తులాల బరువున్న కంకణం, రెండు గొలుసులు, మూడు ఉంగరాలను ఆయన గమనించలేదు. నిర్మల్యం మొత్తాన్ని ఒక ఎర్రటి వస్త్రంలో చుట్టి, దుర్గా నగర్ సమీపంలోని స్టీల్ ప్లాంట్ రైల్వే బ్రిడ్జి కింద ఉన్న డ్రైనేజీ కాలువలో పడేశారు. ఇంటికి వెళ్ళిన తర్వాత నగలు కనిపించకపోవడంతో వారికి అనుమానం వచ్చింది. వెంటనే కాలువ వద్దకు పరుగులు తీసి వెతికినా ఫలితం లేకపోవడంతో, స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన సీఐ కేశవరావు, సిబ్బందిని రంగంలోకి దించారు. జేసీబీ సహాయంతో కాలువలో నీటి ప్రవాహాన్ని మళ్లించి, వేగాన్ని తగ్గించారు. అనంతరం కాలువలో చెల్లాచెదురుగా పడి ఉన్న నగలను సిబ్బంది ఒక్కొక్కటిగా వెలికితీశారు. ఆ ఆభరణాలను దంపతులకు సురక్షితంగా అప్పగించారు. పోయాయనుకున్న బంగారం తిరిగి చేతికి అందడంతో ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయింది. పోలీసులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పండగలు, పూజల సమయంలో విలువైన వస్తువుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సీఐ సూచించారు.



# తాళ్ళపేటలో పచ్చదనం పండుగ

## అటవీశాఖ కార్యాలయంలో ఘనంగా 'వన మహోత్సవం'

**జనం పవర్ జర్నలిస్టు దండేపల్లి ( షేక్ సద్దాం హుస్సేన్ ) ఆగస్టు: 25**

దండేపల్లి మండలం లోని తాళ్లపేట అటవీ శాఖ కార్యాలయం లో భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా తాళ్ళపేట అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలనే సందేశంతో ఈ వేడుకను ఒక పండుగలా చేపట్టారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. వికాస్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, వర్షపాతం సమృద్ధిగా ఉండటానికి వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యతను పౌరులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. తాళ్లపేట ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి మరియు మాజీ వైస్ ఎంపీపీ





ఆకుల రాజేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ . గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడానికి అటవీశాఖ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని, ప్రజాప్రతినిధులుగా తమ వంతు గ్రామంలో మరింత మొక్కలు నాటుతామని పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో వివిధ రకాల నీడనిచ్చే, ఫలాలనిచ్చే మొక్కలను అటవీశాఖ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు ఉత్సాహంగా నాటారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సాగరిక, రాము

సెక్షన్ ఆఫీసర్లు: అతవుల్లా, నరేశ్

బీట్ ఆఫీసర్లు: రహీమోద్దిన్, అనిత, జ్యోతి

బేస్ క్యాంప్ సిబ్బంది మరియు అటవీ సంరక్షణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ మాజీ ఓఎస్డీ కేసు: జూబ్లీహిల్స్ సీఐపై వేటు

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) ఎన్. సుమంత్‌కు సంబంధించిన కేసులో జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై వేటు పడింది. కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ) ముత్తు యాదవ్‌ను సస్పెండ్ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును పోలీసులు చేపట్టిన చేసిన తీరుపై విచారణకు కూడా ఆదేశించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సుమంత్ ఇప్పటికీ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్) నమోదు చేయడంలో జాప్యం జరిగిందని, నిందితుడిని పట్టుకోవడంలో సీఐ విఫలమయ్యారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి సుమంత్ డ్రైవర్‌ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

కేసు నేపథ్యం ఏమిటి?

బోడుప్పల్‌కు చెందిన రియల్టర్ గొంగిడి హరికృష్ణ ఫిర్యాదు మేరకు సుమంత్‌తో పాటు మరో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి,




రూ.10 కోట్లు డిమాండ్ చేశారని హరికృష్ణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 30న రాము కార్యాలయంలో కలవాలని సుమంత్ కోరగా, అక్కడికి వెళ్లిన తనను దుర్భాషలాడుతూ ఇనుప రాడ్‌తో దాడి చేశాడని తెలిపారు. సుమంత్ ఆదేశాలతో మిగిలిన వారు కూడా దాడిలో పాలుపంచుకున్నారని వివరించారు. ఈ దాడిలో తన ఎడమ చేతికి ఫ్రాక్చర్ అయిందని, తీవ్ర రక్తస్రావంతో పాటు ఇతర గాయాలయ్యాయని, ఆగస్టు 10న శస్త్రచికిత్స చేయించుకున్నానని బాధితుడు పేర్కొన్నాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సుమంత్, రాము, ప్రశాంత్, అరుణ్ కుమార్ రెడ్డి, కార్తీక్, మహేందర్ రెడ్డిలపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసును విచారణ నిమిత్తం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 109 కింద హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీలో దుమారం రేగిన విషయం తెలిసిందే. ఈ వివాదం నడుస్తున్న తరుణంలోనే, మంత్రి మాజీ ఓఎస్డీపై తీవ్రమైన ఆరోపణలతో కేసు నమోదు కావడం, ఇప్పుడు ఆ కేసులో పోలీసు అధికారిపై వేటు పడటం చర్చనీయాంశంగా మారింది.

Published and Owned by... CEO: Tudum Padmavathi, Editor: Tudum Jeetender, Registration No. UDYAM-KR-02-0005137: Published at: Kawal, Jannaram, Mancherial - 504 205, Phone No: +91 8500 789 798: website : www. Janmpowerjournalist.online